TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 151 | ఆదివారం11 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



ప్రధాని మోదీ హయాంలో వీళ్ల

## ఆటలు సాగవు: నితిన్ నబీన్

దేశాన్ని అస్థిరపరిచే కుట్ర జరుగుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సారథ్యంలోని ఇండియా కూటమి, కాక్రోచ్ జనతా పార్టీతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనుచరులు కలిసి ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. శాంతి సామరస్యాలతో జీవిస్తున్న 140 కోట్ల ప్రజలున్న దేశాన్ని అస్థిర పరిచేందుకు వీరంతా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు దేశంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

2



ఢిల్లీలో పరిస్థితి ఎమర్జెన్సీ కంటే

## దారుణంగా ఉంది: అరవింద్ కేజ్రీవాల్

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ చేపట్టనున్న ఆందోళన నేపథ్యంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.'ప్రధాని మోదీ సంపూర్ణ నియంతృత్వ పాలనలో మనం జీవిస్తున్నాం. ఎమర్జెన్సీలో కూడా ఇంత దారుణంగా లేదు. ఇది ఎమర్జెన్సీని మించినది. రైళ్లను, మెట్రోలను, రోడ్డు మార్గాలను నిలిపివేశారు.

2



2

సీజేపీ వ్యవస్థాపకుడు

## అభిజీత్ దీప్కే ఇంట విషాదం.. నానమ్మ కన్నుమూత

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు, కన్వీనర్ అభిజీత్ దీప్కే ఇంట విషాదం నెలకొంది. ఆయన నానమ్మ సావిత్రీ బాయి శంకర్ దీప్కే(80) మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. శనివారం తుదిశ్వాస విడిచారు.



# ఢిల్లీలో ఉద్రిక్తత..



- యుద్ధరంగంలా ఢిల్లీ సరిహద్దులు, కీలక ప్రాంతాలు
- అత్యంత కఠినమైన భద్రతా చర్యగా స్పైక్ స్ట్రిప్స్
- బారికేడ్లతో పాటు రోడ్లపై ఇనుప మేకులు..
- అదుపులోకి అభిజీత్ డిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలు
- 20,000 మందికి పైగా పోలీసు, కేంద్ర బలగాలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ జజీూ తలపెట్టిన జంతర్ మంతర్ నిరసనల నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దులు, కీలక ప్రాంతాలు పూర్తిగా యుద్ధరంగంలా మారాయి. ఆందోళనకారులు నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు కేవలం బారికేడ్లే కాకుండా, అత్యంత కఠినమైన భద్రతా చర్యగా స్పైక్ స్ట్రిప్స్‌ను రంగంలోకి దించారు. సౌత్-ఈస్ట్ ఢిల్లీలోని మోహన్ కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లపై మేకులు ఉండే స్పైక్ స్ట్రిప్స్‌ను అమర్చారు. నిషేధిత ప్రాంతాల వైపు ఎలాంటి వాహనాలు రాకుండా, అనుమానాస్పద కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పోలీసులు అనుమతిస్తున్నారు.

పట్టభద్రుల మద్దతు కూడగట్టండి..

## కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు



2

జిల్లాలో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.



2

## ఢిల్లీలో ఆంక్షలపై శశి థరూర్ ఆగ్రహం.. 'ఎమర్-జెన్‌జీ' అంటూ విమర్శలు

'సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను

## తిప్పికొట్టండి.. నేతలకు రాంచందర్ రావు పిలుపు



2

'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని నేతలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు(శనివారం) నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, ఆల్ సెల్స్ కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన సమావేశమయ్యారు.

నిరసనలో పాల్గొన్న మమత,

## కేజ్రీవాల్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు..

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని సౌత్ అవెన్యూ ప్రాంతంలో మమతా బెనర్జీతో పాటు తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సులో తరలించారు.

2



# ఢిల్లీలో ఉద్రిక్తత..

## యుద్ధరంగంలా ఢిల్లీ సరిహద్దులు, కీలక ప్రాంతాలు

### అత్యంత కఠినమైన భద్రతా చర్యగా స్పైక్ స్ట్రిప్స్

### బారికేడ్లతో పాటు రోడ్లపై ఇనుప మేకులు..

### అదుపులోకి అభిజీత్ డిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలు

### 20,000 మందికి పైగా పోలీసు, కేంద్ర బలగాలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ జబీూ తలపెట్టిన జంతర్ మంతర్ నిరసనల నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దులు, కీలక ప్రాంతాలు పూర్తిగా యుద్ధరంగంలా మారాయి. ఆందోళనకారులు నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు కేవలం బారికేడ్లే కాకుండా, అత్యంత కఠినమైన భద్రతా చర్యగా స్పైక్ స్ట్రిప్స్‌ను రంగంలోకి దించారు. సౌత్-ఈస్ట్ ఢిల్లీలోని మోహన్ కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లపై మేకులు ఉండే స్పైక్ స్ట్రిప్స్‌ను అమర్చారు. నిషేధిత ప్రాంతాల వైపు ఎలాంటి వాహనాలు రాకుండా, అనుమానాస్పద కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పోలీసులు అనుమతిస్తున్నారు. నిరసనలో పాల్గొనేందుకు విమానాశ్రయానికి చేరుకున్న ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ, అభిజీత్ డిప్కే, సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఢిల్లీ పోలీసులు విమానం దిగగానే అదుపులోకి తీసుకున్నారు. నగరవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 500 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు నిర్బంధించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 20,000 మందికి పైగా పోలీసు, కేంద్ర బలగాలను మోహరించింది. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఙవీ=జ) ఆదేశాల మేరకు 45 మెట్రో స్టేషన్లలో ప్రవేశాలను నిలిపివేశారు. అలాగే శనివారం ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఢిల్లీకి రావాల్సిన 250కి పైగా రైళ్లను రద్దు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా న్యూఢిల్లీ జిల్లాను 20 ప్రత్యేక జోన్లుగా విభజించి, సీనియర్ అధికారులను క్షేత్రస్థాయిలో బందోబస్తు పర్యవేక్షణకు నియమించారు.







# ప్రధాని మోదీ హయాంలో వీళ్ల ఆటలు సాగవు: నితిన్ నబీన్

**న్యూఢిల్లీ**

దేశాన్ని అస్థిరపరిచే కుట్ర జరుగుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సారథ్యంలోని ఇండియా కూటమి, కాక్రోచ్ జనతా పార్టీతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనుచరులు కలిసి ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. శాంతి సామరస్యాలతో జీవిస్తున్న 140 కోట్ల ప్రజలున్న దేశాన్ని అస్థిర పరిచేందుకు వీరంతా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు దేశంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వీటి వెనుక రెండు గ్రూపులు ఉన్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు వివరించారు. వాటిలో ఒకటి రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండియా కూటమి అయితే మరొకటి సీజేపీలోని అరవింద్ కేజ్రీవాల్ అనుచరులు అని సోదాహరణంగా వివరించారు. అయితే వీరి ప్రయత్నాలు సఫలం కావని స్పష్టం చేశారు. మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారని తెలిపారు. దీని నుంచి మీరు పాఠాలు నేర్చుకోకుండా.. దేశాన్ని అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ అజెండాతో ప్రేరేపించబడి విదేశీ శక్తుల ఆదేశాలతో వీరంతా ఈ ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. దేశంలో శాంతి నెలకొల్పేందుకు.. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నామని నితిన్ నబీన్ వివరించారు. ఇప్పటికే దేశంలో నక్సలిజాన్ని రూపుమాపామని గుర్తు చేశారు. అర్బన్ నక్సల్స్ దేశాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నుతున్నారని చెప్పారు. ప్రధాని మోదీ హయాంలో వీళ్ల ఆటలు సాగవని ఆయన కుండ బద్దలు కొట్టారు.ప్రపంచం సంక్షోభం ఎదుర్కొన్నప్పటికీ.. భారత్ మాత్రం పురోగమిస్తునే ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బలమైన ప్రజాస్వామ్య భారతదేశానికి అపారమైన శక్తి ఉందని అన్నారు. దేశభక్తులంతా ఒకతాటిపైకి వచ్చి.. మీ కలల కూలదోస్తారని వారిని ఉద్దేశించి బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో పరిస్థితి ఎమర్జెన్సీ కంటే దారుణంగా ఉంది: అరవింద్ కేజ్రీవాల్

**ఇంటర్నెట్ డెస్క్:**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ చేపట్టనున్న ఆందోళన నేపథ్యంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.'ప్రధాని మోదీ సంపూర్ణ నియంతృత్వ పాలనలో మనం జీవిస్తున్నాం. ఎమర్జెన్సీలో కూడా ఇంత దారుణంగా లేదు. ఇది ఎమర్జెన్సీని మించినది. రైళ్లను, మెట్రోలను, రోడ్డు మార్గాలను నిలిపివేశారు. కాగా.. విమానంలో సీజేపీ నేతలు వస్తే.. విమానం దిగడంతోనే వారిని అరెస్ట్ చేయడం నిజంగా భయాన్ని కలిగిస్తోంది. మోదీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా కాలరాస్తున్నారు. ప్రధాని మోదీకి తాను దొంగ ఓట్లతోనే ఎన్నికల్లో గెలిచానని స్పష్టంగా తెలుసు.. అందుకే ఈ ఉద్యమాన్ని అణచివేసి తన మోసం బయటపడకుండా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు' అని కేజ్రీవాల్ తీవ్రంగా ఆరోపించారు.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఇంట విషాదం.. నానమ్మ కన్నుమూత

**ఇంటర్నెట్ డెస్క్:**

కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు, కన్వీనర్ అభిజీత్ దీప్కే ఇంట విషాదం నెలకొంది. ఆయన నానమ్మ సావిత్రీ బాయి శంకర్ దీప్కే(80) మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె.. శనివారం తుదిశ్వాస విడిచారు.కాగా.. ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు ముంబై నుంచి వచ్చిన అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను పోలీసులు విమానం దిగిన వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దీప్కే నానమ్మ మృతి.. వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆమె అంత్యక్రియలు ఆదివారం ఉదయం నిర్వహించనున్నట్లు అభిజీత్ బంధువొకరు తెలిపారు. నానమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అభిజీత్ కూడా స్వగ్రామానికి చేరుకోనున్నట్లు సమాచారం.

# పట్టభద్రుల మద్దతు కూడగట్టండి.. కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు

**ఖమ్మం,**

జిల్లాలో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీపడటం లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను రూ.9 వేల కోట్లతో చెల్లించామని వెల్లడించారు. ఉద్యోగ నియామకాలు.. ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పట్టభద్రులకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఖాదర్ బాబా, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సర్'పై కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టండి.. నేతలకు రాంచందర్ రావు పిలుపు

**హైదరాబాద్,**

'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాలని నేతలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు(శనివారం) నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, ఆల్ సెల్స్ కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించిందని వెల్లడించారు.బోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఖండించారు. వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ సంస్థలపై బురదజల్లుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ప్రచారాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల ప్రజాస్వామ్యానికి చేకూరే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు రాంచందర్ రావు పిలుపునిచ్చారు.





నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఈరోజు ఎంగిలిపు బతుకమ్మ పండగ సందర్భంగా పద్మశాలి కాలనీలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన లిద్దెద రవీందర్
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో ఆంక్షలపై శశి థరూర్ ఆగ్రహం.. 'ఎమర్-జెన్‌జీ' అంటూ విమర్శలు

**ఇంటర్నెట్ డెస్క్:**

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసన నేపథ్యంలో పోలీసులు ఆంక్షలు విధించడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణపై ప్రజలకున్న సందేహాలను నివృత్తి చేయాల్సింది పోయి, రాజధానిని దిగ్బంధించడం మరిన్ని అనుమానాలకు తావిస్తుందని ఆయన విమర్శించారు. ఎన్నికల నిష్పాక్షికతపై విశ్వాసం ఉన్న ప్రభుత్వం.. ప్రజల ప్రశ్నలకు సమాధానాలివ్వాలే తప్ప వారిపై లాఠీలు ఎత్తడం ఏమాత్రం సరికాదని ఎక్స్ వేదికగా మండిపడ్డారాయన.కాగా.. జంతర్ మంతర్ వద్ద ప్రధాన సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ తలపెట్టిన నిరసనను అడ్డుకునేందుకు పోలీసులు పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పలు పార్టీ నేతలు, వందలాది మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు శశి థరూర్. నగరంలో కొద్దిపాటి దూరంలో ప్రతిచోటా తనిఖీ కేంద్రాలు, బారికేడ్లు, రోడ్లపై స్పైక్ స్ట్రిప్స్(ఇనుప మేకుల్లాంటివి) ఏర్పాటు చేశారన్నారు. సుమారు 22 వేల మంది పోలీసులు, పారా మిలటరీ సిబ్బందిని మోహరించడం సహా 250 రైళ్లను రద్దు చేశారని, 45 మెట్రో స్టేషన్లను మూసివేశారని పేర్కొన్నారు. పలువురు యువతను ఇళ్లు, వీధుల్లో నుంచే అదుపులోకి తీసుకొంటున్నారని కూడా తెలుస్తోందని చెప్పుకొచ్చారు.ఢిల్లీ నగరం నడిబొడ్డున అంతర్జాల సేవలను బంద్ చేయడాన్ని మరింత దిగజారుడు చర్యగా థరూర్ అభివర్ణించారు. ప్రజలు నిరసన తెలిపేందుకు ఉద్దేశించిన జంతర్ మంతర్ మార్గాలను మూసివేయడాన్ని తప్పుబట్టిన ఆయన.. మహిళలకు రక్షణ కల్పించాల్సిన సమయంలో కనిపించని ఈ భారీ పోలీస్ బలగాలు, ఇప్పుడెక్కడి నుంచి పుట్టుకొచ్చాయని నిలదీశారు. అదుపులోకి తీసుకున్న నిరసనకారులను వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి సోమవారంనాడు మరోసారి తలెత్తితే.. మళ్లీ దిగ్బంధిస్తారా అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీని గుర్తుచేసేలా 'ఎమర్-జెన్‌జీ(జువవతీ--+వఙ్గ)' ఉందంటూ ప్రభుత్వ తీరుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# నిరసనలో పాల్గొన్న మమత, కేజ్రీవాల్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు..

**ఇంటర్నెట్ డెస్క్:**

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జబీూ) చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్లిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని సౌత్ అవెన్యూ ప్రాంతంలో మమతా బెనర్జీతో పాటు తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సులో తరలించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ నోటికి బ్యాండేజ్ అంటించుకుని నిరసన తెలిపారు. పోలీసులు తమను బస్సులో తరలిస్తున్న సమయంలో మమతా బెనర్జీ వీడియో సందేశం విడుదల చేశారు. ప్రభుత్వం తమతో అనుచితంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. ప్రజల గొంతుకను బలోపేతం చేసేందుకు ఇండియా కూటమి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు..ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం చుట్టూ ఉదయం నుంచే పోలీసులు మోహరించారు. నిరసనలో పాల్గొనేందుకు బయటకు వచ్చినప్పుడు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇక, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను అరెస్ట్ చేసి ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియానికి తరలించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నిరసనకు పలు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి.





తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు. కరెంటు కోతలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు అంటూ బిఆర్ఎస్ నాయకులు నాటకాలు ఆడుతున్నారు. ఈ యాసంగి సీజన్లో నియోజకవర్గంలో 1,20,000 ఎకరాల ధాన్యం సాగు అవుతుంది. రైతులకు సన్న వడ్లు మరియు దొడ్డు వడ్ల కు అధిక ధర ఉన్నందున ప్రజా పాలల్లో రైతాంగం మొత్తం సంతోషం ఆనందంలో ఉన్నారు. ఎలినినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువ పడడం వల్ల యాసంగి ఆరుతడి పంటలు పెసలు, వేరుశనగ, మినుములు, మంచి శనగలు వేసుకోవాలని రైతులకు సూచించిన,

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# రూ.9.41 కోట్ల అధికారిక ఆస్తులు.. మార్కెట్ విలువ రూ.100 కోట్లపైనేనా..?!!

## మహబూబాబాద్ పౌరసరఫరాల అధికారి ఆస్తులపై ఏసీబీ సోదాలు.. బినామీ కోణంలోనూ విచారణ



**అక్టోబర్ 10( 24 న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాసంశెట్టి నరసింహారావు ఆస్తుల వ్యవహారంలో చర్చనీయాంశంగా విలువల వ్యత్యాసం..
ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై ఏసీబీ నిర్వహించిన సోదాల్లో అధికారిక లెక్కల ప్రకారం రూ.9,41,06,975 విలువైన ఆస్తులను గుర్తించినట్లు ప్రకటించింది. వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు సమాచారం.

వివిధ ప్రాంతాల్లో ఆస్తులు

ఖమ్మం జిల్లా బల్లెపల్లి రఘునాథపాలెం వెలుగుమట్లలో 1,230.16 గజాల విస్తీర్ణంలో ఐదు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. సూర్యాపేట జిల్లా కల్మలచెరువులో 1.08 ఎకరాలు, నిజామాబాద్ జిల్లా సిరికొండలో 21.3 ఎకరాలు, నమవరంలో 5.31 ఎకరాల భూములు ఉన్నట్లు ఏసీబీ వివరించింది. ఖమ్మం జిల్లా కవిరాజ్నగర్లో జీ2 జీ4 భవనాలు, హైదరాబాద్లోని ఎల్బీనగర్, బైరామల్గూడ సాగర్ ఎన్క్లేవ్లో మూడు అంతస్తుల ఇల్లు ఉన్నట్లు వెల్లడించింది.విలువల్లో వ్యత్యాసం ఎందుకు? సిరికొండలోని 21.3 ఎకరాల భూమి డాక్యుమెంట్ విలువ రూ.76 లక్షలుగా ఉండగా, అగ్రిమెంట్ విలువ రూ.6.54 కోట్లకు పైగా ఉన్నట్లు ఏసీబీ తెలిపింది. అధికారిక లెక్కల్లో డాక్యుమెంట్ విలువలు, మార్కెట్ అంచనాల్లో ప్రస్తుత ధరలు వేర్వేరుగా ఉండే అవకాశం ఉంది. అయితే రూ.100 కోట్లకు పైగా మార్కెట్ విలువ అన్నది ఇంకా తుది అధికారిక నిర్ధారణ కాదు. ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించిన నిధులు, ఆదాయ వనరులు, బినామీ లావాదేవీలపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. బ్యాంకు ఖాతాలు, లాకర్ల వివరాలను పరిశీలించిన తర్వాతే ఆస్తుల వాస్తవ విలువ, ఆదాయానికి మించిన ఆస్తులపై స్పష్టత రానుంది.

# ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మన బతుకమ్మ పండుగతొలిరోజైన ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి మనసులో సంతోషాన్ని నింపాలి. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో అమ్మవారిని కొలిచే ఈ పండుగ మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకఅమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ?? అందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శు భాకాంక్షలు







సంస్కృతీ సంప్రదాయాల కలబోతగా, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యే ఈ తొమ్మిది రోజూల పండుగ మీ జీవితంలో సరికొత్త కాంతులు నింపాలని ఆశిస్తూ...
ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

# ఎమ్మెల్యే గారి ఇంటి నుండి ఘనంగా ప్రారంభం ఐన బతుకమ్మ సంబరాలు





ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి ఇంటి బతుకమ్మ వేడుకలకు బయలుదేరిన సందర్భం...!! తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ఆడపడుచులందరికీ ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు.

# సుర్మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, ఉప్పల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ఉప్పల్‌లోని సుర్మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడుతూ పండుగ శోభను సంతరించుకుంది.
ఈ వేడుకలకు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలు, ఆటలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.



తల్లిదండ్రులు సైతం వేడుకల్లో పాల్గొని కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి వేడుకల ద్వారా భావితరాలకు మన సంస్కృతి గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ శ్రావ్య రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు మన పండుగలు, సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో సుర్మౌంట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సల్లా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,నాని, మణి,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.







తీరొక్క పూలతో తీర్చిదిద్ది...ఆటపాటలు,కోలాటాలు అవధుల్లేని ఆడబిడ్డలు ఆనందాలతో జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దీ=

# అక్రమ అరెస్టులతో మరియు రవాణా వ్యవస్థను స్తంభింపజేసినా ఉద్యమం ఉధృతం

## మోది పోలీస్ బలగాలను తుపాకులతో భారత పౌరులపైకి పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## -- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

ఢిల్లీ , అక్టోబర్ 9: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, మమతా బెనర్జీ, అభిజిత్ దీప్కేతో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మోదీ చెర నుండి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. విమానాల్లోనే నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం, ఢిల్లీకి వెళ్లే రైళ్లను నిలిపివేయడం, మెట్రో సేవలకు ఆటంకం కలిగించడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.అరెస్టులతో, రవాణా వ్యవస్థను స్తంభింపజేసి, పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపి ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని, ఇలాంటి చర్యలకు పాల్పడినంత మాత్రాన ప్రజల పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు ఓటు హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా, రైళ్లు, మెట్రోలను నిలిపివేసినా ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు."మోదీ, అమిత్ షా.. అరెస్టులతో ప్రజలను భయపెట్టలేరు. పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. 'మోదీ హటావో.. దేశ్ కో బచావో' నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారు" అని డాక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.



# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

## మాదిగ బిడ్డగా ఆయన సేవలు, పోరాటాలను గుర్తించి తగిన గౌరవం ఇవ్వాలి: నద్దునూరి రఘు

హనుమకొండ అక్టోబర్ 9:
ఆత్మకూర్ మండల వీ=రూ మాజీ అధ్యక్షులు నద్దునూరి రఘు మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
మన మాదిగ బిడ్డలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా, సమాజం కోసం పనిచేస్తూ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలనే తపన ఉన్నవారిలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ లాంటి వారు అరుదుగా ఉంటారని నద్దునూరి రఘు అన్నారు.
సామాజిక సేవతో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ, మాదిగ సమాజం హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న డాక్టర్ రామకృష్ణ గారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలు, పార్టీ కార్యక్రమాల్లో ఆయన పోషిస్తున్న పాత్ర, ప్రజల కోసం చేస్తున్న పోరాటాలను గుర్తించి ఆయనకు తగిన రాజకీయ గౌరవం కల్పించాలని నద్దునూరి రఘు కోరారు.
డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలనే డిమాండ్‌కు మాదిగ సమాజం తరఫున తమ మద్దతు ఉంటుందని తెలిపారు.
"మాదిగ బిడ్డలు ఎదగాలి.. సమాజం కోసం పనిచేసే వారికి గుర్తింపు రావాలి.. పోరాడే నాయకులకు తగిన గౌరవం దక్కాలి. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారి సేవలను, పోరాటాలను, పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి" అని ఆత్మకూర్ మండల వీ=రూ మాజీ అధ్యక్షులు నద్దునూరి రఘు డిమాండ్ చేశారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# 13కోట్ల జీవన్మృతుల దేశం నిరసన



దేశం ఇప్పుడు అట్టుడుకుతున్నది. మన దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. భారత రాజ్యాంగం యథేచ్ఛగా, ఎలాంటి జంకూగొంకు లేకుండా ఉల్లంఘించబడుతూ వుంది. ప్రజల స్వేచ్ఛ, హక్కుల అణచివేత నిరంతరం సాగుతున్నది. దేశం అంతటా మతోన్మాదాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజిస్తున్నారు. విద్యార్థులకు సరైన బడులు, చదువుకునే అవకాశాలు, ఉద్యోగాలు లేవు. యువత భవిత గాఢాంధకారంలో వుంది. రైతులు, కార్మికులు, మహిళలు, దళితులూ, ఆదివాసుల స్థితి దారుణంగా వుంది. మొత్తం మీద ప్రజలు ఎవరూ నిశ్చింతగా లేరు. కానీ అందరిలో దేశం ఎందుకు ఇలా తయారు అయింది? అని అనిపించినా అడగలేని భయం మాత్రం అంతటా అలముకున్నది. నిరాశ, భయం ఇక ఇంతే అనుకుంటున్న సమయాన, జన్ జీ తరం నిశ్చల తటాకంలో రాయి విసిరి ప్రకంపనాలు సృష్టించిన చందాన, సమాజంలో నూతన ప్రభంజనాన్ని, కదలికల్ని తీసుకు వచ్చింది. ఒదిగి, నోరు మూసుకు బతకమన్న ఆడపిల్లలు వీధుల్లోకి వచ్చి పులుల్లా గర్జిస్తున్నారు. కాటికి కాలు చాపాల్సిన వయసు వృద్ధులు చేతి కర్రలు, చక్రాల కుర్చీలెక్కి ధర్నాలకు, సభలకు వచ్చి పిల్లల పక్కన నిలబడుతున్నారు. ఇప్పుడు కాకపోతే మరెప్పటికీ కాదు. హమ్మయ్యా ఇప్పటి కన్నా ఏమి జరగాలో అది ఈ దేశంలో మొదలవుతూ వుంది అనే మాటలు, దేశం అంతటా వినబడుతున్నాయి. పార్టీలకు, సిద్ధాంతాలకు అతీతంగా ప్రజాస్వామిక వ్యవస్థలను, దేశాన్ని రక్షించుకోవడం ఇవ్వాల్టి తక్షణ అవసరం అని అనేక మంది గుర్తించడం మొదలైంది. ¬ూశ్రీంశీ =ఘుం - తెలంగాణ పూల జాతర అక్టోబర్ 10 జంతర్ మంతర్ నిరసనను జంతర్ మంతర్ 2.0గా పిలుస్తునారు. ఈ పోరాటం ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం అన్న అంశం చుట్టూ జరుగుతూ వుంది. గత కొన్ని రోజులుగా అనేక విద్యార్థి సంస్థలు, కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి), ప్రతిపక్ష పార్టీలు, సివిల్ సొసైటీ సంస్థలు కలిసి దేశమంతటా ఆందోళనలు చేస్తున్నాయి. ఢిల్లీ జంతర్ మంతర్, ముంబై శివాజీ పార్క్, బెంగళూరు ఫ్రీడమ్ పార్క్ వంటి చోట్ల ఈ ధర్నాలు, ఊరేగింపులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఓటర్ల హక్కుకు గట్టి దిక్కు లేదా? ¬ూంజవఱఅంవఎవత్ జంతర్ మంతర్‌లో జరిగే ధర్నా సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాలు సంయుక్తంగా ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి, ఐక్యంగా ఒక ప్రకటనను ఇచ్చాయి. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారించాలని, సర్ నిలిపివేయాలని, జనవరి 2025 ఓటరు జాబితా పునరుద్ధరణ చేయాలనీ, అన్ని అవకతవకలపై స్వతంత్ర విచారణ జరపాలని, 2023 నియామక చట్టం రద్దు చేయాలనీ వాళ్ళు డిమాండు చేశారు. "ప్యాక్ యువర్ బ్యాగ్స్, ఇది సుదీర్ఘ పోరాటం" అని పిలుపునిచ్చారు. జన్‌జీ, విద్యార్థి సంస్థలు, ఇండియా బ్లాక్, పౌర సమాజం అందరం ఒకే వైపు నిలబడి, ఐక్యంగా పోరాడితే విజయం సాధిస్తాం అని విద్యార్థి నాయకురాలు నేహా బోరా అన్నారు. ¬ూశ్రీంశీ =ఘుం - డాక్టర్ల ప్రచారంలో నైతిక సూత్రాలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్). 2025 జూన్‌లో బీహార్‌లో ప్రారంభమై, ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించింది. ఈ ప్రక్రియ అసలు ఉద్దేశం, అధికార బిజెపి పార్టీకి ఉన్న హిడెన్ ఎజెండా వేరని, ఏమాత్రం పారదర్శకత లేని ప్రక్రియ ఇదని, దీనిని నిలిపివేయాలని మొదటి నుండి మేధావులు, ప్రతిపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు వారు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ వచ్చారు. వాళ్ళు ఇది ఓటు చోరీకి మార్గం అని విమర్శించారు. సరైన డాక్యుమెంట్లు లేని వారు అనే పేరుతో ముఖ్యంగా పేద, మైనారిటీ, మహిళా, వలస కార్మికులు ఎక్కువగా తొలగించబడ్డారు. అలాగే ఫారం 6 లో అనధికారిక మార్పులు చేసి, కొత్త ఓటర్ల నమోదును మరింత కష్టతరం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, ఢిల్లీ వంటి చోట్ల ప్రారంభ దశలోనే 10 -35 శాతం వరకు ఓటర్ల తగ్గింపు జరిగింది. బీహార్‌లో మొదటి దశలో సుమారు 47 లక్షల తగ్గింపు అంటే 9 శాతం, రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 7.2 కోట్ల తొలగింపులు జరిగాయి. మూడవ దశలోనూ ఇప్పుడు లక్షల్లో తగ్గింపు కొనసాగుతోంది. మొత్తంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 13కోట్లకు పైగా ఓటర్ల తొలగింపులు జరిగాయి. ఈ మొత్తం ప్రక్రియ ముగిసే నాటికి ఎన్ని లక్షల, కోట్ల మంది తొలగించబడతారో వేచిచూడాలి. 2026 సెప్టెంబర్‌లో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సీనియర్ రిపోర్టర్ రితికా చోప్రా బృందం ఎన్నికల కమిషన్ అంతర్గత నోట్స్, లేఖలు, అధికారులతో ఇంటర్వ్యూలు ఆధారంగా ఒక కథనాన్ని తయారు చేసింది. మొత్తం మీద ఈ పరిశోధన బయటపెట్టిన తిరుగులేని ఆధారాలు, ప్రతిపక్షాలనుంచి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. అవకతవకలపై విచారణ డిమాండ్లకు దారితీసింది. ఇది ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, కమిషన్ స్వతంత్రతపై, పని తీరుపై తీవ్రమైన అనుమానాలను, అనేక ప్రశ్నలను లేవనెత్తింది. జ్ఞానేశ్ కుమార్ 1988 బ్యాచ్ కేరళ క్యాడర్ ఐఎఎస్ అధికారి. 2024లో ఎలక్షన్ కమిషనర్‌గా, 2025 ఫిబ్రవరిలో సిఇసి గా నియమితుడయ్యారు. అతనిపై మొదటి నుండి ఆర్థిక అవినీతి ఆరోపణలున్నాయి. జమ్మూకశ్మీర్‌తో సహా, అనేక కీలక విషయాలలో బిజెపికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ బిజెపి విశ్వాసపాత్రుడు అతడని అంటారు. అందువల్లే ప్రతిపక్షాలు జ్ఞానేశ్‌ని కోట్లాది ఓటర్ల పేర్లు తొలగించిన, ఏ మాత్రం పారదర్శకత లేని డిక్టేటర్ పాలకుల తొత్తు అనీ, మోడీ ప్రభుత్వం కీలుబొమ్మ, ఓటు చోరీకి ముఖ్య వాస్తుశిల్పి అని ఆరోపిస్తున్నాయి. మరిన్ని కనుగొనండి కెరీర్ కౌన్సెలింగ్ దినపత్రికలు చదవండి స్థానిక వార్తలు చదవండి ఇప్పుడిక రెండవ దశ ఆందోళన ప్రారంభం అయింది.

# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ??




చిట్యాల మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ గారు అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు.

కూతురు సాద్వీక వీడీదీూ చదువు ఖర్చు మొత్తం తానే భరిస్తానని ఇచ్చిన మాట ప్రకారం, ఈరోజు మొదటి సంవత్సర ఫీజు రూ.1,20,000 అందజేశారు. మిగిలిన 4 సంవత్సరాలు కూడా కడతానని హామీ ఇచ్చారు.

తన కూతురు విన్నుత్న కూడా వీడీదీూ చదువుతోందని, ఏ సహాయం కావాలన్నా సంప్రదించాలని చెబుతూ ఇద్దరినీ పరిచయం చేశారు.

బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.



మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు పేద ఇంటి బిడ్డ చదువుకు కావలసిన 4 లక్షల 50 వేల రూపాయలు తానే భరిస్తానని హామీ ఇచ్చిన
పేదల పెన్నిధి
రాజన్న

## ఇచ్చిన మాట ప్రకారం.. చిన్నారికి శస్త్రచికిత్స

బాధిత కుటుంబానికి ఇచ్చిన హామీ మేరకు మంత్రి చొరవ తీసుకుని హైదరాబాద్‌లోని కొండాపూర్ కిమ్స్ ఆసుపత్రిలో చిన్నారిని చేర్పించి శస్త్రచికిత్స చేయించారు. శస్త్రచికిత్స పూర్తయిన అనంతరం మంత్రి నేడు ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని ఆప్యాయంగా పలకరించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,మరో 2లక్షలు ఆర్థికసాయం అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు స్పీచ్ థెరపీ పూర్తిచేస్తే రానున్న కొన్ని నెలల్లో చిన్నారి మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు వివరించారు. తమ బిడ్డకు మెరుగైన వైద్యం అందడంతో పాటు, భవిష్యత్తుపై ఆశలు చిగురించడంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచి, బిడ్డకు చికిత్స చేయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బిడ్డ భవిష్యత్తుకూ భరోసా.. విద్యా బాధ్యతలు నావే

చిన్నారికి వైద్యం అందించడంతోనే తన బాధ్యత ముగిసిపోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. బిడ్డ భవిష్యత్తులో విద్యకు సంబంధించిన పూర్తి బాధ్యతలను తానే తీసుకుంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిన్నారి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం,ఎంతో భవిష్యత్ ఉన్న ఓ చిన్నారి జీవితంలో కొత్త ఆశలు నింపడం, ఆ బిడ్డ భవిష్యత్తుకు భరోసా కల్పించడం.. ఇవే ప్రజాసేవకు నిజమైన అర్థమని పలువురు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సేవలు
కొనియాడుతున్నారు....



# భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్.



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :10 ( అన్వేషనేత్రం ): భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఎన్ .సోమయ్య, పుప్పాల వీరన్న, రేపాక లింగయ్య డిమాండ్



చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక మహాత్మా గాంధీ రోడ్డు లోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను పునః సమీక్షించాలని,ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలని,అవకతవకలతో కూడిన సర్ ప్రక్రియను రద్దు చేయాలని,ఇప్పటివరకు తొలగించిన 13 కోట్ల ఓట్లపై సమగ్ర, స్వతంత్ర విచారణ జరపాలని,ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం - 2023 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు జన్మ హక్కు లాంటిదని దానిని ఉల్లంఘించే హక్కు ఎలక్షన్ కమిషన్కు లేదని హెచ్చరించారు . ఎలాంటి షరతులు లేకుండా ఓటు హక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును నిబంధనల ప్రకారం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో యూఎస్పిసి నాయకులు సిరికొండ అనిల్ కుమార్, మహేందర్, షేక్ ఉమర్ ,జి వెంకటయ్య, బి దేవేందర్, బి ఆదం, సాహెబలి, ఎన్ నాగేశ్వరరావు,పరమేష్ ,సిహెచ్ రమేష్ , ఆనంద భాస్కర్ ,ధరావత్ లాలు, సిద్దిక్ భాష,ఆర్ శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి ,బి ఆనంద్ ,ఆర్ సుధాకర్ , జె లింగస్వామి ,ఏ రామకృష్ణ, ఎం యాదయ్య పి నరసింహ చారి ,ఏలే సీనయ్య ,ఎస్ విజయ్, డి బాలాజీ ,జి వెంకటేశ్వర్లు ,ఎన్ సైదా, డి వెంకన్న ,కే రాఘవులు తదితరులు పాల్గొన్నరు.

## పరకాలకు జిల్లా హోదా ఎందుకు తేలేదంటూ నిలదీసిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు..

### అమరధామం వరకు బీజేపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన ర్యాలీ

?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)

?తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో అమరవీరుల త్యాగాలకు నిలయమైన పరకాలను జిల్లాగా ప్రకటించకుండా, కనీస గుర్తింపు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు విమర్శించారు. పరకాలకు జిల్లా హోదా సాధించడంలో విఫలమైన గత ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

?వినూత్న నిరసన ర్యాలీ: బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గజ్జెల నిరంజన్ నాయకత్వంలో పార్టీ కార్యాలయం నుంచి అమరధామం వరకు వినూత్న నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ



సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

?మాజీ ఎమ్మెల్యేపై నిలదీత: ర్యాలీ అనంతరం జరిగిన సభలో డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. పదేళ్ల పాటు అధికారంలో ఉండి, నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలకు జిల్లా హోదా ఎందుకు తీసుకురేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. కేవలం పాలాభిషేకాలు, ఆర్భాటపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

?పరకాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం: పరకాల ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రచారాలు కాదని, అమరవీరుల చరిత్రకు తగిన గుర్తింపు, జిల్లా హోదా మరియు పట్టణ సమగ్ర అభివృద్ధి అని స్పష్టం చేశారు. పరకాల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి, అమరవీరుల త్యాగాలకు సరైన గౌరవం దక్కేవరకు బీజేపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని నాయకులు తేల్చిచెప్పారు.

?పాల్గొన్న ప్రముఖులు:

ఈ నిరసన కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్‌కుమార్, బెజ్జంకి పూర్ణ చారి, ఆకుల లావణ్య శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి. జయంతి లాల్, దేవనూరి మేఘనాథ్, జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, మండల అధ్యక్షులు కాసుగంటి రాజ్ కుమార్ గౌడ్, నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగెం పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, గుండెబోయిన నర్సయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఉడుత చిరంజీవి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు దుబాసి కృష్ణ ప్రసాద్, నాయకులు మార్గ రాజభద్రయ్య, సాదా మధుకర్, దంచనాధుల సత్యనారాయణ, దంచనాధుల కిరణ్, పిట్ట కిశోర్, ముత్యాల దేవేందర్, ఆకుల రాంబాబు, ద్యాల దేవరాజ్, బీజేపీఎం జిల్లా అధ్యక్షులు కొలనుపాక రేవంత్ సిద్ధు, మాచబోయిన క్రాంతి, కక్కు రాజు, జనగాం రాజు, రసమల్ల నవీన్, దుముల నగేష్, రేగురి శశిధర్ రెడ్డి, మార్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కనగల్ కెవిఆర్ సోషల్ మీడియా న్యూస్:- కనగల్ మండలంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన

కనగల్ మండలంలో రేపు మంత్రి రెండు డబుల్ రోడ్ల ప్రారంభోత్సవాలు.. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: లిమండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి

కనగల్, అక్టోబర్ 10 (కెవిఆర్ సోషల్ మీడియా): తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆదివారం కనగల్ మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలను అనుసంధానించే రెండు డబుల్ రోడ్లను ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు తేలకంటిగూడెం నుంచి తొరగల్ మీదుగా ముషంపల్లి వరకు నిర్మించిన డబుల్ రోడ్డు ప్రారంభోత్సవం, ఉదయం 10:30 గంటలకు సాగర్ రోడ్డు నుంచి చెట్ల చెన్నారం, చిన్న మాదారం, తంగేళ్లవారిగూడెం మీదుగా ముషంపల్లి వరకు నిర్మించిన డబుల్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి గారికి ఘన స్వాగతం పలకాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి పిలుపునిచ్చారు. –లిమండల అభివృద్ధికి సంబంధించిన ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు.

మీ
గడ్డం అనూప్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కనగల్
8500959204ల9618738636




## మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు - కార్యకర్త కూతురి ఫీజు రూ.1,20,000 అందజేత

చిట్యాల




చిట్యాల మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త బూడిద శేఖర్ గారు అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు, ఆయన కుమార్తె సాద్వీక వీడీదీూ చదువు ఖర్చు మొత్తం తానే భరిస్తానని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు సాద్వీక మొదటి సంవత్సర వీడీదీూ ఫీజు రూ.1,20,000/- ను ఆమె చేతికి అందించారు. మిగిలిన 4 సంవత్సరాల ఫీజు కూడా తానే కడతానని హామీ ఇచ్చారు.అనంతరం తన కూతురు కూడా వీడీదీూ చదువుతోందని,



చదువులో ఏదైనా సందేహం ఉన్నా, ఏ సహాయం కావాలన్నా తన కూతురు విన్నుత్న ను సంప్రదించాలని చెబుతూ, తన కూతురు విన్నుత్నను సాద్వికకు పరిచయం చేశారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే గారి గొప్ప మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్ గారు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పోలీసు క్రీడాకారుల ఎంపికలు ప్రారంభం

## రాష్ట్రస్థాయి పోటీలకు ప్రతిభావంతుల ఎంపికే లక్ష్యం: ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, అక్టోబరు 10 ( అన్వేషనేత్రం ):ఐదో తెలంగాణ పోలీసు క్రీడలు--2026లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలో భాగంగా యాదాద్రి ఐదో జోన్ స్థాయి క్రీడా ఎంపికలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటే








క్రీడాకారులను ఎంపిక చేయడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.
తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఐదో పోలీసు క్రీడల్లో భాగంగా క్లస్టర్-డి పోటీలు నవంబరు 3 నుంచి 5 వరకు వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో, క్లస్టర్-ఇ పోటీలు నవంబరు 25 నుంచి 28 వరకు నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరగనున్నాయని వెల్లడించారు. ఈ పోటీల్లో పురుషులు, మహిళలకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
నల్లగొండలో నిర్వహించిన జోనల్ స్థాయి ఎంపికల్లో క్రీడాకారుల ప్రతిభ, నైపుణ్యం, శారీరక సామర్థ్యం, ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని ఉత్తములను ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.
విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు విధుల్లో మరింత చురుకుదనాన్ని పెంచుతాయని తెలిపారు. సిబ్బందిలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా శాఖ తరఫున సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, హరిబాబు, శ్రీనుతో పాటు పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :10 ( అన్వేషనేత్రం):**

బంగారు బొమ్మ కేంద్రంలోని కిషోర్ థియేటర్ వద్ద శనివారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొదటి రోజు ఎంగిలి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ






సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆడపడుచులందరు శనివారం నుంచి తొమ్మిది రోజులపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రంగురంగుల పూల పూలను పేర్చుతూ గౌరమ్మను పూజిస్తూ ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సంగీతారెడ్డి, మల్లీశ్వరి,వల్లపు మంజుల, సమత, ఉమా, స్వప్న, పద్మ, ఉమా, సరిత, విజయ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ.



## మహిళలతో కలిసి ఎంగిలిపువ్వు బతుకమ్మను పేర్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 10 ( అన్వేషనేత్రం):
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది తన నివాసంలో



ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా ప్రసిద్ధి చెందింది. పూలను పూజిస్తూ, ప్రకృతితో మమేకమై మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఏటా ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ప్రతి రోజు ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలతో బతుకమ్మను పేర్చి పూజలు నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత.
వివిధ రకాల పూలను అందంగా పేర్చి బతుకమ్మను రూపొందించడం, మహిళలంతా ఒకచోట చేరి వలయాకారంలో తిరుగుతూ జానపద గీతాలు ఆలపించడం బతుకమ్మ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ పండుగ మహిళల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు కుటుంబ బంధాలను, సామాజిక అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ప్రకృతి ప్రసాదించిన పూలతో అమ్మవారిని పూజించడం ద్వారా ప్రకృతి పట్ల గౌరవం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను కూడా ఈ పండుగ చాటిచెబుతుంది.
ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొనడం వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు భావితరాలకు వాటి విశిష్టతను తెలియజేయడంలో బతుకమ్మ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయి. మహిళలు తమ సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగలను ఉత్సాహంగా జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతిక వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది జె న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ ఎంగిలిపువ్వు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక

## కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో బతుకమ్మను పేర్చిన డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :10 ( అన్వేషనేత్రం):
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని తన తల్లి, చెల్లి, బావ, భార్య, బిడ్డతో కలిసి తన ఇంట్లో బతుకమ్మను పేర్చే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమైన గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు.





రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు.
పండుగ సందర్భంగా తెలంగాణలోని మహిళలు, యువతులు కాలనీలు, కూడళ్లు, గ్రామాలు, చెరువుల వద్ద పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి బతుకమ్మ ఆడుతూ సందడి చేస్తారని తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో విడదీయలేని భాగమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరితో కలిసి బతుకమ్మను పేర్చడం ఆనందాన్ని కలిగించడంతోపాటు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.
ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రజలకు, తెలంగాణ ఆడపడుచులకు కక్కిరేణి శ్రీనివాస్ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.





**శాలిగౌరారం మండలం**

ఈరోజు నకిరేకల్ కు చెందిన ప్రముఖ న్యాయవాది అక్కనపల్లి వీరస్వామి గారి మాతృమూర్తిలి అయినా లక్ష్మమ్మ గారి దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శ
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి





**నకిరేకల్ / మున్సిపాలిటీ**

నకిరేకల్ మున్సిపాలిటీ 20వ వార్డుకు చెందిన చెవుగోని శీను ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి తన వంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**నకిరేకల్**



తెలంగాణ సంస్కృతిలో భాగమైన పెత్తరమాస (పితృ పక్షం) సందర్భంగా పితృదేవతలను స్మరించుకోవడం ఆనవాయితీ.ఈ క్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తన స్వగృహంలో తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలమాల వేసి, దీప ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి పురోహితుల సమక్షంలో పితృదేవతలకు నివాళులర్పించారు.తల్లిదండ్రుల ఆశీస్సులే మనకు కొండంత అండ అని, పెత్తరమాసలో పితృదేవతలను ఆరాధించడం మన సంస్కృతి గొప్పతనమని ఆయన తెలిపారు.



**నకిరేకల్ / మున్సిపాలిటీ**



కనకదుర్గ ఆలయ నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశంగారునకిరేకల్ పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దసరా సెలవుల్లో ఇంటి భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

?(భూపాలపల్లి – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)



?దసరా సెలవుల్లో ఊళ్లకు వెళ్లే ప్రజలు ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీస్ గస్తీ, మొబైల్ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.
?ఇళ్ల నుంచి బయటకు వెళ్లే సమయంలో ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:
?ఇళ్లకు పటిష్టమైన, బలమైన తాళాలు వేయాలి.
?నగదు, బంగారం వంటి విలువైన ఆభరణాలను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాలి.
?ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలి. ?తమ ప్రయాణ వివరాలను సోషల్ మీడియా వేదికగా ఎప్పుడూ బహిరంగంగా వెల్లడించవద్దు. ?పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ?"మీ భద్రతే మా బాధ్యత -- ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి" అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నాయకులు వోగిలిశెట్టి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు.. ఘనంగా సత్కరించిన కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి



(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)

కాంగ్రెస్ పార్టీ నాయకులు వోగిలిశెట్టి అనిల్ కుమార్ జన్మదినం సందర్భంగా శనివారం రోజున కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యులు, జి.డబ్ల్యు?య.ఎం.సి. మాజీ మేయర్ గుండు సుధారాణిని వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసినారు.
ఈ సందర్భంగా గుండు సుధారాణి వోగిలిశెట్టి అనిల్ కుమార్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.
పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో వోగిలిశెట్టి అనిల్ కుమార్‌కు మాజీ కార్పొరేటర్లు బిల్లా కవిత శ్రీకాంత్, గుండు చందన పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జినుక రమేష్, పాలతి సుమన్ గౌడ్, నాగమయ్య గుడి ధర్మకర్త శంకేసి అనిల్ కుమార్, వోగిలిశెట్టి శ్రియ లు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# బుద్దే ప్రవీణ్ కుమార్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



?(వరంగల్ / వర్ధన్నపేట – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)

?వర్ధన్నపేట నియోజకవర్గం 3వ డివిజన్ ఆరెపల్లికి చెందిన బుద్దే ప్రవీణ్ కుమార్ మృతి చెందడంతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.
?కుటుంబ సభ్యులకు పరామర్శ: అనంతరం ఇటీవల మృతి చెందిన కాడబోయిన ఎల్లమ్మ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.
?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. కోలాటాలతో సందడి చేసిన మహిళలు

?(ఆత్మకూర్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)
?ఆత్మకూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. గ్రామానికి చెందిన మహిళలు, యువతులు, పెద్దనాయకులు మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో, అత్యంత ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ?ప్రత్యేక కోలాహలం: గ్రామంలోని మహిళలంతా రంగురంగుల తంగేడు, గునుగు, చామంతి పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను గ్రామ వీధుల్లో కొలువుదీర్చారు. గ్రామ ప్రాంగణం పూల శోభతో, మహిళల కోలాహలంతో కళకళలాడింది. ?కోలాటాలు మరియు బతుకమ్మ పాటలు: బతుకమ్మల చుట్టూ చేరి సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలు ఒకరికొకరు జోడీగా నిలబడి కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. కోలాటాల చప్పుళ్లు, జానపద గేయాలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ?గ్రామ పెద్దల భాగస్వామ్యం: పల్లెటూరి వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నపిల్లలు, యువతతో పాటు గ్రామానికి చెందిన వృద్ధులు, పెద్దలందరూ ప్రత్యక్షంగా పాల్గొని వేడుకల నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామ ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయని పెద్దలు కొనియాడారు.



# వరంగల్ చరిత్రను ముక్కలు చేసిన కేసీఆర్.. పదేళ్లుగా జిల్లా ప్రజలకు తీరని అన్యాయం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

?(హన్మకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)

?కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ మహానగరాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అశాస్త్రీయంగా విభజించి, జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వరంగల్ జిల్లాల విభజనకు పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
?భారీ ర్యాలీ మరియు దిష్టిబొమ్మ దహనం: డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి, వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విభజించిన కేసీఆర్ నిర్ణయానికి నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు నల్లజెండాలు, నిరసన నినాదాలతో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జిల్లాల విభజనకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్వరూపం, ప్రజల అవసరాలు, యువత భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వరంగల్‌ను విభజించడాన్నే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.
?యువత భవిష్యత్తుకు తీవ్ర నష్టం: వరంగల్ జిల్లాను అశాస్త్రీయంగా విభజించడం వల్ల ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యత దెబ్బతినడంతో పాటు, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, స్థానికత ఆధారంగా లభించాల్సిన ప్రయోజనాల విషయంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని ఎమ్మెల్యే



నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ఈ అన్యాయాన్ని పలుమార్లు ప్రశ్నించామని, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వరంగల్ అభివృద్ధికి తీవ్ర నష్టం కలిగించిందని విమర్శించారు.
?చారిత్రక వారసత్వ విస్మరణ: కాకతీయుల పాలనా వైభవానికి, తెలంగాణ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిన వరంగల్ కోట, వేయి స్తంభాల దేవాలయం, చారిత్రక కట్టడాలు ఉన్న ఈ ప్రాంతాన్ని పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ లెక్కలకే ప్రాధాన్యమిస్తూ విభజించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరంగల్‌కు ఉన్న చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా ప్రాధాన్యతను కాపాడాల్సిన పాలకులే ఆ వారసత్వాన్ని విస్మరించారని మండిపడ్డారు.
?రాజకీయ భయాలతోనే విభజన: వరంగల్ నుంచి మొదలయ్యే ప్రజా ఉద్యమాలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తాయనే భయంతోనే ఈ ప్రాంత రాజకీయ ఐక్యతను దెబ్బతీసేలా జిల్లాల విభజనకు పాల్పడ్డారనే విమర్శను ఆయన ముందుకు తెచ్చారు. సిద్ధిపేటకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో వరంగల్ అభివృద్ధిని విస్మరించారని, ఈ ప్రాంతానికి రావాల్సిన ప్రాధాన్యతను, అవకాశాలను దూరం చేశారని ఆరోపించారు. జిల్లా విభజన జరిగి పదేళ్లు పూర్తయిన ఈ రోజును జిల్లా ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన రోజుగా అభివర్ణించారు.
?కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని నాయిని పేర్కొన్నారు. మరోవైపు, గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నలు ఎదురైనప్పుడు వాటికి సమాధానం చెప్పకుండా సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా దుష్ప్రచారానికి పాల్పడటం రాజకీయ బాధ్యతారాహిత్యమని విమర్శించారు. వరంగల్ ప్రజల ప్రయోజనాల కంటే స్వార్థ రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన నాయకులను జిల్లా ప్రజలు క్షమించరని హెచ్చరించారు.
?ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై అవమానకర చర్యలు కాంగ్రెస్ పతనానికి నాంది: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

(హన్మకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 10, 2026)

తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ జిల్లాల ఏర్పాటు దశాబ్ది సందర్భంగా శనివారం హనుమకొండలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
కేసీఆర్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు పోలిక: కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, 33 జిల్లాలను ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లాకు కలెక్టరేట్ల నిర్మాణం చేపట్టడం ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. రైతుబంధు, రైతుబీమా, నాణ్యమైన విద్యుత్



సరఫరా వంటి పథకాలతో రైతాంగానికి భరోసా కల్పించారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు.
పరకాల నియోజకవర్గ అభివృద్ధి: కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన పరకాల రెవెన్యూ డివిజన్‌ను సాధించామని, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించామని గుర్తుచేశారు. దామెర, నడికుడ నూతన మండలాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టామన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ద్వారా మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. హనుమకొండలో 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం సహా విద్యా, వైద్య రంగాలకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.
కేసీఆర్‌ను అవమానిస్తే తీవ్ర ప్రజ్ఞాగ్రహం: తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసి, రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన కేసీఆర్ పట్ల కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడం, రంపాలతో కోసే విధంగా ప్రదర్శనలు నిర్వహించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ సాధకుడిని అవమానించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు.
ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడిని అవమానించడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించలేరని అన్నారు. కేసీఆర్‌ను కించపరిచే చర్యలకు పాల్పడే నాయకులకు ప్రజాక్షేత్రంలో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే రాజకీయాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, తాటికొండ రాజయ్య, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తదితర నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సాందీప్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.. గానూతుల సత్యనారాయణరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 10 ( అన్వేషనేత్రం):పట్టణంలోని డీవీకే రోడ్డులో ఉన్న సాందీప్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. పాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.



విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకుడు గానూతుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ప్రతి పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని, వాటిని భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు, వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు పాఠశాలలో ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయినులు, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు.



# వెయిట్‌లిఫ్టింగ్‌లో అష్రఫ్ అహ్మద్‌కు ప్రథమ స్థానం

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

### మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి

నల్లగొండ /హైదరాబాద్, ( అన్వేషనేత్రం):

ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన అఖిల భారత సివిల్ సర్వీసెస్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఇస్లాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ అష్రఫ్ అహ్మద్ సత్తా చాటారు. 95 కిలోల విభాగంలో పోటీపడి ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అష్రఫ్



అహ్మద్ విజయం పట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, ఎదుల మధుసూదన్ రెడ్డి, అఖిల భారత క్రైస్తవ మండలి ప్రధాన కార్యదర్శి పసల శౌరయ్య, వైఎంసీఏ రాష్ట్ర అధ్యక్షుడు టి.ఎస్. విలియమ్స్, కార్పొరేటర్లు కార్తీక్, నాగరాజు, జిల్లా పవర్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు జనైత్ హష్మీ, మొహితుల్లా, సామ్యూల్ ఎలోయే, తౌశిక్ అహ్మద్, రఫీ, జలాలుద్దీన్, గోపాల్ తదితరులు అభినందనలు తెలిపారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ- ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





# ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# అతనికి నేను ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434